T/TG/2025/1001/6866/1155

తెలుగు కె న్యూస్

తెలంగాణ | డిజిటల్ తెలుగు దినపత్రిక | ఆంధ్రప్రదేశ్

సంపుటి:00 సంచిక:00 ఆదివారం 01-11-2026 పేజీలు:04 వెల:02

ఇందిరా గాంధీ వర్ధంతి..

శక్తి స్థల్‌లో సీఎం రేవంత్ రెడ్డి నివాళులు

మాజీ ప్రధాని ఇందిరా గాంధీ వర్ధంతి సందర్భంగా ఢిల్లీలోని శక్తి స్థల్ వద్ద కాంగ్రెస్ నేతలు ఘనంగా నివాళులర్పించారు. శనివారం ఉదయం ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్‌తో పాటు ఢిల్లీ పర్యటనలో ఉన్న తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇందిరా గాంధీ సమాధి వద్ద పుష్పాంజలి ఘటించారు.మ్యాప్‌లు చూడండిఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాజీ ప్రధాని ఇందిరా గాంధీ దేశానికి చేసిన సేవలను స్మరించుకున్నారు. దేశాభివృద్ధికి, ప్రజాస్వామ్య పరిరక్షణకు ఆమె అందించిన సేవలు చిరస్మరణీయమని గుర్తు చేశారు. ఇందిరా గాంధీ వర్ధంతి కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు పాల్గొని ఆమెకు నివాళులర్పించారు. ఢిల్లీ పర్యటనలో భాగంగా సీఎం రేవంత్ రెడ్డి ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.



ఎస్టీపీపి లో

"జాతీయ ఇక్యతా దినోత్సవం" నిర్వహణ

జైపూర్ అక్టోబర్ 31 తెలుగు కే న్యూస్ ప్రతినిధి గంగాధరి రాజయ్య కేంద్ర ప్రభుత్వ మరియు సింగరేణి సంస్థ ఆదేశాల మేరకు తేది: 31.10.2026 రోజున సర్దార్ వల్లభ్ భాయ్ పటేల్ గారి జయంతి సందర్బంగా జాతీయ ఇక్యతా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిఎం (పిసిఎస్) వి.వి. సుధాకర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా జిఎం (పిసిఎస్) వి.వి. సుధాకర్ రెడ్డి.మాట్లాడుతూ సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ గుజరాత్ లో జన్మిశీచారన్నారు. భారత స్వాతంత్ర్య సమరయోధుడు, సంఘ సంస్కర్త మరియు ఆధునిక భారతదేశ నిర్మాత. ఎందుకంటే ఆయన స్వాతంత్ర్యం తర్వాత దాదాపు 560కి పైగా ఉన్న దేశీయ సంస్థానాలను భారత యూనియన్‌లో విలీనం చేయడంలో కీలక పాత్ర పోషించారు. వాటిలో హైదరాబాద్, జునాగఢ్ వంటి అనేక సంస్థానాలు ఆయన నాయకత్వంలో భారత యూనియన్‌లో భాగమయ్యాయి. దేశాన్ని ఏకం చేయడంలో ఆయన చూపిన అసాధారణ ధైర్య సాహసాల కారణంగా ఆయన్ను 'భారతదేశపు ఉక్కు మనిషి' (×తీశీఅ మీఱఅ శీట ×అఎఱ) అని పిలుస్తారన్నారు. ఈ ఏకీకరణ వల్లనే భారతదేశం జాతీయ సమైక్యతను సాధించగలిగిందని అన్నారు. అందువల్లనే వారి యొక్క జయంతిని జాతీయ ఐక్యతా దినోత్సవంగా జరుపుకుంటున్నామన్నారు.సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ ఒక ఆధునిక, ఏకీకృత భారతదేశ నిర్మాణానికి ఒక ముఖ్యమైన పునాది వేశారని చెప్పవచ్చు. వారిని నేటి యువత అలాగే ప్రతి సింగరేణి ఉద్యోగి ఆదర్శంగా తీసుకోని మన సంస్థ అభివృద్ధికి, తద్వారా రాష్ట్ర మరియు దేశ అభివృద్ధికి కృషి చేయాలన్నారు.అనంతరం అధికారులు మరియు ఉద్యోగులు కలిసి జాతీయ ఐక్యతా దినోత్సవ ప్రతిజ్ఞ చేయడం జరిగింది.ఈ కార్యక్రమములో జిఎం (పిసిఎస్) వి.వి. సుధాకర్ రెడ్డి ఏఐటియుసి పిట్ సెక్రెటరీ సత్యనారాయణ , సిఎంఓఎఐ బ్రాంచ్ ప్రెసిడెంట్ డి. పంతులా చీఫ్(ఓఎం) కే. శివప్రసాద్ డిజిఎం (ఫైనాన్స్) ఓదెలు, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ ఠాకూర్ మోహన్ సింగ్ ఇతర అధికారులు మరియు ఉద్యోగులు పాల్గొన్నారు.
ఇట్లు అధికార ప్రతినిధి

ఇందిరా గాంధీ విగ్రహానికి పూలమాల వేసి

నివాళులు అర్పించిన కాంగ్రెస్ శ్రేణులు

కరీంనగర్ కే అవప్రం అక్టోబర్ 31 మాజీ ప్రధాని స్వర్గీయ శ్రీమతి ఇందిరాగాంధీ గారి వర్ధంతి సందర్భంగా నేడు కరీంనగర్ పట్టణంలో ఇందిరా చౌరది ఏర్పాటు చేసిన కార్యక్రమానికి కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షులు వైద్యుల అంజన్ కుమార్ గారు హాజరై మాజీ డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ మైనారిటీ సెల్ అధ్యక్షులు ఎండి తాజుద్దీన్, జిల్లా కాంగ్రెస్ బీసీ సెల్ అధ్యక్షులు పులి ఆంజనేయులు గౌడ్, జిల్లా కాంగ్రెస్ ఎస్టి సెల్ అధ్యక్షులు శ్రావణ్ నాయక్ తో పాటు పలువురు నాయకులతో కలిసి ఇందిరాగాంధీ విగ్రహానికి పూలమాల సమర్పించి ఘనంగా నివాళులు అర్పించినారు ఈ సందర్భంగా కార్యకర్తమన్ని ఉద్దేశించి వైద్యుల అంజన్ కుమార్ గారు మాట్లాడుతూ "మాజీ ప్రధానమంత్రి భారతదేశ ప్రజల ఆశాజ్యోతి శ్రీమతి ఇందిరా గాంధీ గారి వర్ధంతి సందర్భంగా ఈరోజు కరీంనగర్ పట్టణంలో ఇందిరా చౌక్ లో వారికి కాంగ్రెస్ పక్షాన ఘన నివాళులు అర్పిస్తున్నాము శ్రీమతి ఇందిరా గాంధీ గారు ఈ దేశానికి ప్రధాని అయిన తర్వాత అనేక సంక్షేమ కార్యక్రమాలతో పాటు 'గరీబీ హటావో' నినాదంతో ప్రతి పేదవాడికి రోటీ, కపడా ఔర్ మకాన్ కార్యక్రమాన్ని తీసుకొని ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చినటువంటి మహనీత శ్రీమతి ఇందిరా గాంధీ గారు.వారు తీసుకొచ్చిన అనేక సంక్షేమ కార్యక్రమాన్ని ఈరోజు రాష్ట్రంలో మన ముఖ్యమంత్రి ప్రజాపాలన రేవంత్ అన్న గారి నాయకత్వంలో అదేవిధంగా ఈరోజు అనేక సంక్షేమ కార్యక్రమాలు జరుగుతున్నాయి అంటే ప్రతి పేదవాడి కళ్లల్లో ఆనందం చూసే కార్యక్రమం తీసుకుంటున్నాం.శ్రీమతి ఇందిరా గాంధీ గారు అనాడు దేశం కొరకు అనేక ఉద్యమాలు చేసి, అనేక పోరాటాలు చేసి, ఇయ్యాల మనకు కావలసినటువంటి మౌలిక వసతులను కల్పించినటువంటి మహనీత శ్రీమతి ఇందిరా గాంధీ గారు.

11 వ పోలీస్ బెటాలియన్ భాకరాపేట సిద్దవటం

రాష్ట్రీయ ఏక్తా దివస్ -- 2026 'రన్ ఫర్ యూనిటీ' కార్యక్రమం

సిద్దవటం తెలుగు కె న్యూస్ అక్టోబర్ 31 సిద్దవటం మండలం అయినటువంటి శ్రీ కె ఆనంద రెడ్డి, ఐ్రా (బీజ)/ కమాండెంట్, 11వ బెటాలియన్, భాకరాపేట గారి ఆదేశాల మేరకు బెటాలియన్ నందు ఈ దినము భారతదేశ ఉక్కుమనిషి, దేశ తొలి ఉప ప్రధానమంత్రి, సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకుని రాష్ట్రీయ ఏక్తా దివస్ -- 2026 సందర్భంగా 'రన్ ఫర్ యూనిటీ' పరుగు పోటీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ×× బెటాలియన్ ఏపీఎస్పీ అధికారులు మరియు సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు. అనంతరం సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. తదుపరి జాతీయ ఐక్యతా ప్రతిజ్ఞను చదివి వినిపించి, కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు మరియు సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా జాతీయ సమైక్యత, సమగ్రత, ఐక్యత మరియు సోదరభావాన్ని పెంపొందించుకోవడంతో పాటు దేశ ఐక్యతను కాపాడటంలో ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమానికి పాల్గొన్న వారు అసిస్టెంట్ కమాండెంట్/ శ్రీ పి. రాజశేఖర్ గారు, లు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

ఏకత్వానికి ప్రతిరూపమే జాతీయ ఐక్యతా దినోత్సవం

జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

మంచిర్యాల జిల్లా అక్టోబర్ 31, 2026: తెలుగు కే న్యూస్ ప్రతినిధి గంగాధరి రాజయ్య.దేశంలోని ప్రజలందరి ఏకత్వానికి ప్రతిరూపమే జాతీయ ఐక్యత దినోత్సవం అని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం జాతీయ ఐక్యతా దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య, (రెవెన్యూ) వి.రాములు, జిల్లా రెవెన్యూ అధికారి మోతిలాల్ లతో హాజరై వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది తో జాతీయ ఐక్యతా ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ దేశ సమగ్రత, ఐక్యత, సమైక్యతను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, జాతీయ ఐక్యతా స్ఫూర్తిని పెంపొందిస్తూ దేశ సమగ్రతను పరిరక్షించేందుకు నిరంతరం కృషి చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.మంచిర్యాల జిల్లా పౌర సంబంధాల అధికారిచే జారీ చేయనైనది.

ఈరోజు కేటీఆర్ గారిని హైదరాబాదులోనీ వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసిన దీ=రా పార్టీ రాష్ట్ర నాయకులు రేణికుంట్ల ప్రవీణ్ గారు మరియు బెల్లంపల్లి మున్సిపల్ కౌన్సిలర్ కంపల్లి రాజం గారు, దొంగల రాజ్ కుమార్ (చింటూ) గారు,పెద్దనపల్లి సర్పంచ్ కాల్వల శరత్ కుమార్ గారు, కలవడం జరిగింది

రేవంత్ రెడ్డి డైవర్షన్ పాలిటిక్స్:

ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి రెడ్డి

ఉన్న నీళ్లను ఎత్తిపోయకుండా కరువు తీసుకువచ్చి డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారు కేసీఆర్ ఉంటే ఉంటే మోటర్లు ఆన్ చేసి నీటి కష్టాలు లేకుండా చేసేవాడని కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో అనునిత్యం నీటి గురించి ఆలోచించేవాడు ఏ జలాశయంలో ఎంత నీరు ఉందని చూస్తూ అధికారులకు ఎమ్మెల్యేలకు సూచనలు ఇచ్చేవాడు లోడ్ పెరగాక ముందే కరెంటు కొనేందుకు వేరే రాష్ట్రాలతో ఒప్పందం చేసుకునేవాడు కానీ ప్రస్తుతం రేవంత్ రెడ్డి కాలయాపన చేయడం ద్వారా రైతులు ప్రజలు ఇబ్బందులకు గురవుతున్న కారణంగా ముమ్మాటికి కాంగ్రెస్ తెచ్చిన కరువు అని తెలిపారు

కాలనీ ప్రజల సేవే నా పరమావధి...

కేకేఎల్ గౌడ్



మన శిరిడి సాయి నగర్ వీరన్న గుట్ట అభివృద్ధికి మొదటి నుండి అండగా ఉండి అభివృద్ధికి కృషి చేశాను కాలనీవాసులకు మౌలిక సదుపాయాలు కల్పించాను మన కాలనీలో ఒకడిగా ఉంటూ మీ అందరి సమస్యలు నా సమస్యగా భావించి అందరికోసం నిరంతరం అందుబాటులో ఉంటూ సమస్యలు పరిష్కారం దిశగా పనిచేశాను భవిష్యత్తులో అందరికీ అందుబాటులో ఉంటూ సమస్యలు పరిష్కారం దిశగా అడుగులు వేస్తానని షిరిడి సాయి నగర్ వీరన్న గుట్ట అధ్యక్షునిగా కేకేఎల్ గౌడ్ అదేవిధంగా ప్రధాన కార్యదర్శి కే చిన్న యాదవ్ కోశాధికారి కే వెంకట్రావు గార్లను ఆశీర్వదించగలరు అని తెలిపారు

అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలి

జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

మంచిర్యాల జిల్లా అక్టోబర్ 31, 2026: తెలుగు కే న్యూస్ ప్రతినిధి గంగాధరి రాజయ్య.ప్రజల సంక్షేమం, అభివృద్ధి దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, ఈ క్రమంలో అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని కాలేజ్ రోడ్డులో కొనసాగుతున్న క్రిటికల్ కేర్ ఆసుపత్రి నిర్మాణ పనులను ఆకస్మికంగా సందర్శించి పురోగతిని పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందుబాటులో ఉంచేందుకు 129.25 కోట్ల రూపాయలతో ప్రభుత్వ ఆసుపత్రి, 23.75 కోట్ల రూపాయలతో క్రిటికల్ కేర్ విభాగం ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. వైద్య రంగాన్ని బలోపేతం చేస్తూ ప్రజలకు వేగవంతమైన, మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.మంచిర్యాల జిల్లా పౌర సంబంధాల అధికారిచే జారీ చేయడమైనది

ఆలస్యంగా జనన, మరణ ధ్రువీకరణ పత్రాల జారీకి

కొత్త నిబంధనలు

సిద్దవటం తెలుగు కే న్యూస్ అక్టోబర్ 31 సిద్దవటం తహసీల్దార్ విజయ్ కుమార్ జనన, మరణాల నమోదు విషయంలో ప్రభుత్వం కొత్త నిబంధనలను అమల్లోకి తీసుకొచ్చిందని సిద్దవటం తహసీల్దార్ విజయ్ కుమార్ తెలిపారు. జననం జరిగిన 21 రోజుల్లోపు సంబంధిత ఆసుపత్రిలోనే జనన ధ్రువీకరణ పత్రం పొందవచ్చన్నారు. రెండు సంవత్సరాల లోపు ఆలస్యంగా నమోదు చేసుకోవాల్సి వస్తే తహసీల్దార్‌కు దరఖాస్తు చేసుకోవాలని, ఆ దరఖాస్తును ఆర్డీఓ కార్యాలయానికి పంపి, ఆర్డీఓ ద్వారా ధ్రువీకరణ పత్రం జారీ అవుతుందని వివరించారు. పార్లమెంట్ ఆమోదించిన చట్ట నిబంధనల ప్రకారం ఆలస్యమైన జనన, మరణాల నమోదు ప్రక్రియలో మార్పులు తీసుకొచ్చారని, ఈ నిబంధనలు 2026 అక్టోబర్ 1 నుంచి అమల్లోకి వచ్చాయని ఆయన పేర్కొన్నారు.

ఏకగ్రీవ ఎంపీటీసీగా ఎన్నికైన సుభాషిణికి రాటాల రామయ్య అభినందనలు

–ప్రజాసేవలో రవిశంకర్ అందిస్తున్న సేవలు అభినందనీయం

–జనసేన రాష్ట్ర చేనేత వికాస కార్యదర్శి రాటాల రామయ్య

సిద్ధవటం, తెలుగు కే న్యూస్ అక్టోబర్ 31 సిద్ధవటం మండలం మాధవరం--1 ఎంపీటీసీగా రవిశంకర్ సతీమణి సుభాషిణి ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా జనసేన పార్టీ రాష్ట్ర చేనేత వికాస కార్యదర్శి రాటాల రామయ్య తన సతీమణితో కలిసి రవిశంకర్ దంపతులను శనివారం మర్యాదపూర్వకంగా కలుసుకుని హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సుభాషిణికి అభినందనలు తెలియజేస్తూ, ఆమె ప్రజలకు అందుబాటులో ఉంటూ గ్రామాభివృద్ధికి కృషి చేయాలని ఆకాంక్షించారు. అనంతరం రవిశంకర్ నిర్వహిస్తున్న సామాజిక సేవా కార్యక్రమాలను రాటాల రామయ్య ప్రత్యేకంగా ప్రస్తావించారు. మన ఊరికోసం స్వచ్ఛంద సేవా సంస్థ చైర్మన్‌గా, రాష్ట్ర పద్మశాలి సంక్షేమ సంఘం యువజన విభాగం కార్యదర్శిగా రవిశంకర్ అందిస్తున్న సేవలు అభినందనీయమని పేర్కొన్నారు. ప్రజలతో సన్నిహిత సంబంధాలు కలిగి, వారి సమస్యల పట్ల స్పందిస్తూ సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటున్న ఆయన సేవాభావాన్ని ప్రశంసించారు. ప్రజల మధ్య ఉంటూ వారి అవసరాలను గుర్తించి సేవలందించడం గొప్ప విషయమని, ప్రజల ఆదరాభిమానాలు పొందిన వ్యక్తులకు బాధ్యతలు మరింత పెరుగుతాయని రామయ్య అన్నారు. సుభాషిణి ఏకగ్రీవ ఎంపీటీసీగా ఎన్నిక కావడం రవిశంకర్ కుటుంబానికి మాత్రమే కాకుండా గ్రామ ప్రజల విశ్వాసానికి నిదర్శనమని అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా ప్రజలు తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ గ్రామంలోని సమస్యల పరిష్కారానికి, మౌలిక సదుపాయాల అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. ప్రజాప్రతినిధిగా సుభాషిణి ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండాలని, రవిశంకర్ తన సామాజిక సేవా కార్యక్రమాలను మరింత విస్తృతం చేయాలని ఆకాంక్షించారు. ప్రజాసేవలో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహిస్తూ ప్రజల మన్ననలు, ఆదరాభిమానాలు పొందాలని రాటాల రామయ్య మనస్ఫూర్తిగా అభిలషించారు.

ఇందిరాగాంధీ సేవలు చిరస్మరణీయం

అక్కన్నపేటలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో వర్ధంతి కార్యక్రమం

అక్కన్నపేట, అక్టోబర్ 31 (తెలుగు కే న్యూస్) అక్కన్నపేట్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారత మాజీ ప్రధాని ఇందిరాగాంధీ వర్ధంతి కార్యక్రమాన్ని శనివారం కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. భారత తొలి మహిళా ప్రధానమంత్రిగా ఇందిరాగాంధీ దేశ రాజకీయాల్లో చెరగని ముద్ర వేశారని పేర్కొన్నారు. దేశ అభివృద్ధి, పేద ప్రజల సంక్షేమం, వ్యవసాయ రంగ పురోగతి, జాతీయ ఐక్యత, సమగ్రత కోసం ఆమె చేసిన సేవలు చిరస్మరణీయమన్నారు. దేశ రక్షణ, అభివృద్ధి కోసం ఆమె తీసుకున్న నిర్ణయాలు భారత చరిత్రలో ప్రత్యేక స్థానం సంపాదించుకున్నాయని గుర్తుచేశారు. ఆమె ఆశయాలు, కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను ముందుకు తీసుకెళ్లడమే ఇందిరాగాంధీకి అందించే నిజమైన నివాళి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు చింతల మల్లారెడ్డి, సర్పంచ్ చిన్న నాయక్, పంగ రాకేష్, బొమ్మ అఖిలాష్, ముని రాజు, గంగారపు కొమురయ్య, మహేందర్, వల్లపు రాజు, సదయ్య, ఎండీ అక్బర్ బాషా, మంద మహేందర్, దేవనూరి రాజు, కాశివేణి ఎల్లయ్య, ఎలపాని వెంకటయ్య, నక్క కొమురయ్య, నక్క బాలయ్య, అనిల్, బోయిని గణేష్ తదితరులు పాల్గొన్నారు.

రేపు నవంబర్ 1 నాడు ఆదిలాబాద్ గడ్డ పైన

జరుగుతున్న రైతు గర్జన సభకు

లక్షలాదిగా తరలి వెళదాం-

రైతు వ్యతిరేక కాంగ్రెస్ ప్రభుత్వాన్ని పతనం చేద్దాం

మంచిర్యాల జిల్లా అక్టోబర్ 31 తెలుగు కే న్యూస్ ప్రతినిధి గంగాధరి రాజయ్య. పార్టీ కోటపల్లి మండల సోషల్ మీడియా వింగ్ కన్వీనర్ ఆసంపెల్లి సంపత్ కుమార్ గారు మాట్లాడుతూ ....తెలంగాణ రాష్ట్ర రైతాంగం యొక్క కన్నీళ్లకు కారణమైన కాంగ్రెస్ ప్రభుత్వం పై సమర శంఖం పూరించడానికి..కరువు కాటకతో, కరెంట్ కోతలతో, నీరు లేక ఎండిపోతున్న పంట పొలాలను చూసి దుక్కిస్తున్న రైతన్నకు భరోసా కల్పించేందుకు..నవంబర్ 01-2026 నాడు దీఆా పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఖు= గారి అధ్యక్షతన ఆదివాసీ బిడ్డల గడ్డ ఆదిలాబాద్ గడ్డ పై జరిగే రైతు గర్జన సభకు లక్షలాదిగా రైతు బాంధవులు తరలి వెళ్దాం ఈ మోసకారి ప్రభుత్వము యొక్క పతనానికి ఆదిలాబాద్ గడ్డ నుండే నాంది పలుకుదాం.. రైతన్నలకు తెలియజేశారు

దండారి దర్బార్ గోడపత్రికల ఆవిష్కరణ

మంచిర్యాల జిల్లా, బెల్లంపల్లి నియోజకవర్గం: కాసిపేట మండల కేంద్రంలోని నల్లల్ వాగు వద్ద 04-11-2026న నిర్వహించనున్న దండారి దర్బార్ కార్యక్రమానికి సంబంధించిన గోడపత్రికలను డీటీడీవో సురేష్ చేతుల మీదుగా విడుదల చేశారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి కమిటీ సభ్యులు సన్నాహాలు చేపడుతున్నారు. గోడపత్రికల ఆవిష్కరణ కార్యక్రమంలో కమిటీ అధ్యక్షుడు సిడాం రాందాస్, ప్రధాన కార్యదర్శి ఆడ జంగ్, వర్కింగ్ ప్రెసిడెంట్ పెంద్రం హనుమంతు, మడావి అనంతరావు, ఉపాధ్యక్షుడు మడావి వెంకటేష్‌తో పాటు పలువురు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఆహ్వానం రౌండ్ టేబుల్ సమావేశం

తేది: 1/11/2026 ఆదివారం రోజు ఉదయం 10:30 గంటల నుంచి మధ్యాహ్నం 1 గం.ల వరకు జరుగును. తమరు తమ సంస్థ ప్రతినిధి హాజరు కాగలరని ఆహ్వానిస్తున్నాము.

స్థలం:- పూలే భవన్ ౫౫జ ఆఫీస్ వెనుకాల మంచిర్యాల.అంశం.

1,కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న జనగణన కులగణనలో బీసీ కాలన్ని చేర్చాలి. 2,తెలంగాణ కాంగ్రెస్ పార్టీ (ప్రభుత్వం) చేసిన మూడు రాజ్యాంగ,దీజ,రైతు డిక్లరేషన్లను అమలు చెయ్యాలి. నిర్వహణ బహుజన లెఫ్ట్ ఫ్రంట్ (దూఖ్)మంచిర్యాల జిల్లా.ఆహ్వానించు వారు సంకె రవి 9989758283దూలం శ్రీనివాస్ 7702704374నబ్బని రాజేంద్ర ప్రసాద్9948908573పసులేటి వెంకటేష్8688181123కన్నూరి సమ్మయ్య 8096675546కాదసి ప్రకాష్ 9014075095

ఆరోగ్యానికి చియా, సబ్జా మేజిక్

నిత్య జీవితంలో చియా మరియు సబ్జా గింజలు (జప్ఞఖు ఉ ధూంఅశ్రీ ూవఎంం) తీసుకోవడం వల్ల ఆరోగ్యానికి ఎన్నో ప్రయోజనాలు కలుగుతాయని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు. ఈ రెండింటినీ సూపర్ ఫుడ్స్‌గా పరిగణిస్తారు. ఇవి బరువు తగ్గించడంలో, జీర్ణక్రియను మెరుగుపరచడంలో మరియు శరీర వేడిని (డీశీఎ ఎష్) తగ్గించడంలో కీలక పాత్ర పోషిస్తాయి.సబ్జా గింజల ప్రయోజనాలు (ఙాఎఖు / ధూంఅశ్రీ ూవఎంం): ఇవి శరీర రోగనిరోధక శక్తిని పెంచుతాయి, ఆకలిని నియంత్రించి బరువు తగ్గేందుకు సాయపడతాయి మరియు మలబద్ధకం (జశీఅర్‌ఐజూశ్‌ఊశ్‌ఞ) సమస్యను నయం చేస్తాయి.

జాగ్రత్తలు ఱ సరైన మోతాదు: ఆరోగ్యానికి మంచివే అయినప్పటికీ, ఈ గింజలను రోజుకు రెండు స్పూన్లకు మించి తీసుకోకూడదని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

అరగొండ అపోలో నర్సింగ్ కళాశాలలో జాతీయ ఐక్యత దినోత్సవం

తవణంపల్లి అక్టోబర్ 31 (తెలుగు కే న్యూస్) తవణంపల్లి అరగొండ అపోలో కాలేజ్ ఆఫ్ నర్సింగ్‌లో అక్టోబర్ 31న సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకుని జాతీయ ఐక్యత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. లోకేశ్వరి ఆధ్వర్యంలో జాతీయ ఐక్యత ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 150 మంది ఎన్ఎస్ఎస్ వాలంటీర్లతో పాటు కళాశాల బోధన, బోధనేతర సిబ్బంది పాల్గొని దేశ ఐక్యత, సమగ్రత, సమైక్యతను కాపాడేందుకు ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమాన్ని ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ ఆంథోనీ మరియా రాణి, అసిస్టెంట్ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ యు. రిషిత సమన్వయం చేశారు. విద్యార్థులు, అధ్యాపకులు మరియు సిబ్బంది ఉత్సాహంగా పాల్గొని జాతీయ ఐక్యత సందేశాన్ని చాటిచెప్పారు.

1000 కిలోమీటర్లు పాదయాత్ర పూర్తి చేసుకున్న సందర్భంగా 2028లో తెలంగాణలో బీసీల రాజ్యమే తీన్మార్ మల్లన్న, రాష్ట్ర రాజ్యాధికార పార్టీ అధ్యక్షుడు.

తెలుగు కే న్యూస్ తెలంగాణ రాష్ట్ర ప్రతినిధి ఖబర్దార్.. బత్తుల లక్ష్మా రెడ్డి,బీసీల జోలికొస్తే ఊరుకోరెడ్డు, వెలమల దోపిడీకి విరాకులు.. 2028లో తెలంగాణలో బీసీ రాజ్యమే లక్ష్యం! 1000కిలో మీటర్లు పూర్తి చేసుకున్న బీసీ రాజ్యాధికార యాత్రసెప్టెంబర్ 17న గోల్కొండలో మొదలైన తీన్మార్ మల్లన్న పాదయాత్ర 38వ రోజు మిర్యాలగూడకు చేరుకున్న యాత్రమిర్యాలగూడ కార్నర్ మీటింగ్‌లో నిప్పులు చెరిగిన తెలంగాణ రాజ్యాధికార పార్టీ అధ్యక్షులు తీన్మార్ మల్లన్నమిర్యాలగూడలో బీసీ రాజ్యాధికార యాత్ర 1000 కిలోమీటర్లు పూర్తి చేసుకుని 38వ రోజుకు చేరుకుంది.గోల్కొండ కిల్లా నుండి సెప్టెంబర్ 17న ప్రారంభమైన ఈ పాదయాత్ర ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాను పూర్తి చేసుకుని నల్గొండ జిల్లాకు చేరుకుంది.1000 కిలోమీటర్ల పాదయాత్రలో బీసీ ప్రజలను చైతన్యపరుస్తూ, వారిని కలుస్తూ, బీసీలకు గత 80 ఏళ్ల నుండి జరిగిన మోసాన్ని తీన్మార్ మల్లన్న వివరిస్తూ తన పాదయాత్రను కొనసాగిస్తున్నారు.38వ రోజు పాదయాత్ర మిర్యాలగూడకు చేరుకోగా స్థానిక పార్టీ నాయకులు, బీసీ సంఘాల ప్రతినిధులు మల్లన్న గారికి ఘన స్వాగతం పలికారు. అనంతరం మిర్యాలగూడ సెంటర్లో నల్గొండ జిల్లా తెలంగాణ రాజ్యాధికార పార్టీ అధ్యక్షుడు వైద్యం వెంకటేశ్వర్లు అధ్యక్షతన నిర్వహించిన కార్నర్ మీటింగ్లో తీన్మార్ మల్లన్న మాట్లాడారు ఎమ్మెల్యే బత్తుల లక్ష్మా రెడ్డికి వార్నింగ్ -- బీసీ ఉద్యోగులను వేధిస్తే ఊరుకోమిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మా రెడ్డి బీసీలను, బీసీ ఉద్యోగులను తీవ్రంగా ఇబ్బందులకు గురిచేస్తున్నారని మల్లన్న ఆగ్రహం వ్యక్తం చేశారు.గతంలో బత్తుల లక్ష్మా రెడ్డిని తమ్ముడబోయిన అర్జున్ తన వద్దకు తీసుకువచ్చినప్పుడే, అతడు మోసం చేస్తాడని అర్జున్‌కు హెచ్చరించానని గుర్తుచేశారు.అయినప్పటికీ అర్జున్ ప్రజాక్షేత్రంలో ఉంటూ బీసీల కోసం పనిచేస్తుంటే, ఎమ్మెల్యే లక్ష్మా రెడ్డి అతడిపై మరియు బీసీ ఉద్యోగులపై కేసులు పెట్టించి వేధిస్తున్నారని మండిపడ్డారు."బీసీ ఉద్యోగులారా ధైర్యంగా ఉండండి.. బీసీల జోలికొస్తే ఖబర్దార్! ఎక్కడా అదుగు కూడా పెట్టలేరు!" అని మల్లన్న స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డిని తీవ్రంగా హెచ్చరించారు.మిర్యాలగూడ అసెంబ్లీని కచ్చితంగా బీసీల వశం చేసి, బీసీ బిడ్డనే ఎమ్మెల్యేగా గెలిపిస్తామని స్పష్టం చేశారు

డ్రాగన్ ఫ్రూట్ తింటే గుండెకు మేలు: నిపుణులు

డ్రాగన్ ఫ్రూట్ తీసుకోవడం వల్ల శరీరానికి అనేక ఆరోగ్య ప్రయోజనాలు అందుతాయని ఆరోగ్య నిపుణులు స్పష్టం చేస్తున్నారు. ఈ విదేశీ పండులో ఫైబర్, విటమిన్ సి, యాంటీ ఆక్సిడెంట్లు, మెగ్నీషియం, ఐరన్ మరియు పొటాషియం వంటి అత్యవసర పోషకాలు తగిన మోతాదులో లభిస్తాయి.ఈ పండును క్రమం తప్పకుండా ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల గుండె ఆరోగ్యం మెరుగుపడుతుంది. అంతేకాకుండా, శరీరంలోని చెడు కొలెస్ట్రాల్ స్థాయిలను అదుపులో ఉంచడంలో, అలాగే అధిక రక్తపోటును నియంత్రించడంలో డ్రాగన్ ఫ్రూట్ అద్భుతంగా పనిచేస్తుంది.షుగర్ ఉన్నవారు ఏ పండు తినాలన్నా కాస్త ఆలోచిస్తుంటారు. అయితే, డ్రాగన్ ఫ్రూట్ డయాబెటిస్ బాధితులకు కూడా చాలా సురక్షితమైనదేనని నిపుణులు చెబుతున్నారు. ఇది రక్తంలో చక్కెర స్థాయిలను వేగంగా పెంచకుండా సహకరిస్తుంది.జీర్ణక్రియ మెరుగుదల మరియు రోగనిరోధక శక్తిడ్రాగన్ ఫ్రూట్‌లో ఉండే విటమిన్ సి చర్మ కాంతిని పెంచడంతో పాటు శరీరంలో రోగనిరోధక శక్తిని (ఞఎఎబఅఱ్‌ఞ) గణనీయంగా బలపరుస్తుంది. అలాగే, ఇందులో ఉండే పీచు పదార్థం (ఫీఐఎబర్) జీర్ణవ్యవస్థను మెరుగుపరిచి, మలబద్ధకం వంటి సమస్యలను దూరం చేయడంలో సహాయపడుతుంది.అంతేకాకుండా, చర్మ కాంతిని మెరుగుపరిచి, వృద్ధాప్య ఛాయలు త్వరగా దరిచేరకుండా సమర్థవంతంగా నిరోధిస్తాయి.నోని జ్యూస్‌ను ఏ విధంగా తీసుకోవాలి నోని పండు రుచి ఘాటు?? ఉంటుంది కాబట్టి, నాణ్యమైన నోని జ్యూస్‌ను ఉదయాన్నే ఖాళీ కడుపుతో ఒక గ్లాసు గోరువెచ్చని నీటిలో కొద్ది మోతాదులో కలుపుకుని త్రాగవచ్చు. అయితే, కిడ్నీ సమస్యలు ఉన్నవారు లేదా దీర్ఘకాలిక చికిత్సలు తీసుకుంటున్న వారు తప్పనిసరిగా వైద్యుల సలహా తీసుకున్న తర్వాతే దీనిని వినియోగించాలి.కానీ నిజం అందుకు విరుద్ధంగా ఉంది. పగటిపూట మన మెదడు అడెనోసిన్ అనే రసాయనాన్ని ఉత్పత్తి చేస్తుందని, అది నిద్రపోయేలా చేస్తుందని నిపుణులు అంటున్నారు. మనం ఎక్కువసేపు మెలకువగా ఉన్నప్పుడు మెదడులో అడెనోసిన్ తయారవుతుంది. దీని వల్ల మనకు నిద్ర రావడం మొదలవుతుంది. కానీ మనం కెఫీన్ తీసుకున్న వెంటనే అది అడెనోసిన్ రిసెప్టర్లను అడ్డుకుంటుంది. ఇది మిమ్మల్ని అప్రమత్తంగా ఉంచుతుంది. మేల్కొంపడానికి సహాయపడుతుంది. మీరు ఎప్పుడైనా కాఫీ తాగిన తర్వాత కూడా నిద్రతో ఇబ్బంది పడవలసి వస్తే, దానికి కారణం ఇదే.

నోని పండు వల్ల కలిగే అద్భుత ప్రయోజనాలు

ప్రకృతి మనకు ప్రసాదించిన ఎన్నో అరుదైన పండ్లలో నోని పండు ఎంతో ప్రత్యేకమైనది. దీనిని శాస్త్రీయంగా 'మొరిండా సిట్రిఫోలియా' అని పిలుస్తారు. చూడటానికి గరుకుగా, వింత ఆకారంలో ఉంటూ, ఘాటైన వాసన కలిగే ఈ పండును హవాయి, పాలినేషియా వంటి ప్రాంతాల ప్రజలు వేల సంవత్సరాలుగా సంప్రదాయ ఔషధంగా ఉపయోగిస్తున్నారు. శరీరంలో పాడైపోయిన కణాలను పునరుజ్జీవింపజేసే అద్భుత గుణాలు ఉండటం వల్ల దీనిని 'ఫ్రూట్ ఆఫ్ ఇమ్మోర్టాలిటీ' (అమరత్వాన్ని ఇచ్చే కాయ) అని కూడా పిలుస్తుంటారు.నోని పండులో 'ప్రొక్సెరోనైన్' అనే అరుదైన సమ్మేళనం సమృద్ధిగా లభిస్తుంది. మనం నోని రసాన్ని సేవించినప్పుడు శరీరంలోని ఎంజైములు దీనిని 'జెరోనైన్' గా మారుస్తాయి. ఈ జెరోనైన్ శరీరంలో దెబ్బతిన్న కణజాలాలను వేగంగా రిపేర్ చేయడంలోనూ, కణాల నిర్మాణాన్ని బలోపేతం చేయడంలోనూ అద్భుతంగా పనిచేస్తుంది. ఇది కణాల పునరుత్పత్తిని వేగవంతం చేసే 'సెల్యులార్ ఫ్యూయల్' లా పనిచేస్తుంది. నోని పండులో ఉండే 'క్సెరోనైన్' అనే... రక్తనాళాలు సడలించి, రక్తప్రసరణ సాఫీగా జరిగేలా సహకరిస్తుంది. దీనివల్ల రక్తపోటు అదుపులో ఉండటమే కాకుండా, గుండె జబ్బుల ముప్పు గణనీయంగా తగ్గుతుంది. వృద్ధాప్యాన్ని నివారించే శక్తివంతమైన యాంటీ-ఆక్సిడెంట్లుఈ పండులో శక్తివంతమైన యాంటీ-ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి శరీరంలో ఫ్రీ రాడికల్స్‌తో పోరాడి కణాలు త్వరగా క్షీణించకుండా కాపాడతాయి.

నిద్ర లేవగానే కాఫీ తాగొచ్చా?

ప్రతి ఒక్కరి ఉదయం భిన్నంగా ప్రారంభమవుతుంది. కొంతమంది నడక తర్వాత నిమ్మరసం తాగుతారు. మరికొందరు బెడ్‌పైనే కాఫీ కోసం తహతహలాడుతుంటారు. అయితే, నిద్ర లేచిన వెంటనే కాఫీ తాగే అలవాటు ఉన్నవారిలో మీరు కూడా ఒకరైతే, అలా చేయకూడదు ఉండండి. లేచిన ఒక గంట వరకు మనం కాఫీ ఎందుకు తాగకూడదు ఉండాలో ఇప్పుడు తెలుసుకుందాం. నిద్రలేచిన గంటలోపు కాఫీ తాగకూడదని నిపుణులు చెబుతున్నారు. దీనికి కొన్ని కారణాలున్నాయి. నిద్ర లేవగానే కాఫీ తాగితే చురుగ్గా ఉండేందుకు దోహదపడుతుందని భావిస్తుంటారు.

400 మీటర్ల పరుగులో హుస్నాబాద్ విద్యార్థికి ప్రథమ స్థానం

రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు జి. రిశ్వంత్ ఎంపిక

హుస్నాబాద్, అక్టోబరు 31:(తెలుగు కే 24 న్యూస్) 70వ ఉమ్మడి మెదక్ జిల్లా స్థాయి పాఠశాలల అథ్లెటిక్స్ పోటీల్లో హుస్నాబాద్‌కు చెందిన విద్యార్థి ప్రతిభ కనబరిచాడు. 17 ఏళ్ల బాలుర విభాగంలో 400 మీటర్ల పరుగుపందెంలో ప్రథమ స్థానం సాధించి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. సిద్దిపేట జిల్లా పాఠశాల క్రీడా సమాఖ్య (ఎస్‌జీఎఫ్) ఆధ్వర్యంలో సంగారెడ్డి, మెదక్, సిద్దిపేట జిల్లాల ఉమ్మడి స్థాయిలో 14, 17 ఏళ్ల బాలబాలికల అథ్లెటిక్స్ పోటీలను సిద్దిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో నిర్వహించారు. ఈ పోటీల్లో హుస్నాబాద్ ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో ఎంపీసీ ప్రథమ సంవత్సరం చదువుతున్న జి. రిశ్వంత్ 400 మీటర్ల పరుగుపందెంలో మొదటి స్థానంలో నిలిచి రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత సాధించాడు.ఈ సందర్భంగా విజేత రిశ్వంత్‌ను సిద్దిపేట ఏసీపీ రవీందర్ రెడ్డి బంగారు పతకంతో సత్కరించి అభినందించారు. రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థిని కళాశాల ప్రిన్సిపల్ చెన్నూరి గంగాధర్, అధ్యాపకులు శ్రీనివాస్ రాజు, రజిని అభినందించారు. విద్యార్థి కృషిని హుస్నాబాద్ మండల ఎస్‌జీఎఫ్ కార్యదర్శి ఆర్. శ్రీనివాస్ ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్‌జీఎఫ్ కార్యదర్శి నర్రా భాస్కర్ రెడ్డి, అథ్లెటిక్స్ అసోసియేషన్ కార్యదర్శి కె. వెంకటస్వామి, సీనియర్ పీడీలు సుజాత, రామేశ్వర్ రెడ్డి, ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.

మయూరి నగర్ డివిజన్ అభివృద్ధికి

బాటలు వేస్తూ పండుగ లాగా శంకుస్థాపనలు..

శేరిలింగంపల్లి తెలుగు కె న్యూస్ శనివారం నాడు ఉదయం నుండి గౌరవ పి ఎ సి చైర్మన్ ఆరెకపూడి గాంధీ , తాజా మాజీ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ , వివిధ శాఖల అధికారులతో కలిసి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ప్రసాద్స్ ఫౌండేషన్ చైర్మన్ డి ఎస్ ఆర్ కె ప్రసాద్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మోహన్ ముదిరాజ్ , వివిధ కాలనీ అసోసియేషన్ సభ్యులు, పార్టీ నాయకులు, పార్టీ మహిళా నాయకురాళ్లు, కార్యకర్తలు, పాత్రికేయ మిత్రులు, రూ. 13.82.పదమూడు కోట్ల 82ఎనభై రెండు లక్షల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టనున్న, పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది బొల్లారం మెయిన్ రోడ్ లో గల టాటా మోటార్స్ నుండి మీది కుంట చెరువు వరకు రూ. 1 ఒక్క కోటి 75 డెబ్బై ఐదు లక్షల రూపాయలు అంచనా వ్యయంతో నూతనంగా చేపట్టబోయే (బాక్స్ ట్రైన్) వరద నీటి కాలువ నిర్మాణం లిమయూరి నగర్ కాలనీలో వాసిరెడ్డి స్వీట్ హౌస్ నుండి లక్ష్మీ సఫైర్ అపార్ట్మెంట్స్ వరకు రూ. 1.ఒక్క కోటి 99 తొంబై లక్షల రూపాయల అంచన వ్యయంతో నూతనంగా చేపట్టబోయే బీటీ రోడ్డు నిర్మాణం మయూరి నగర్ కాలనీలో రూ. 1 ఒక్క కోటి 78 డెబ్బై ఎనిమిది లక్షల రూపాయల అంచనా వ్యయంతో దివి రెసిడెన్సి నుండి దివ్యశ్రీ అపార్ట్మెంట్స్ వరకు నూతనంగా చేపట్టబోయే (బాక్స్ డ్రైన్) వరద నీటి కాలువ నిర్మాణం 4) నడిగడ్డ తండా కాలనీ లో రోడ్డ్ నెంబర్ 2.లో 32. ముప్పై రెండు లక్షల రూపాయల అంచనా వ్యయంతో నూతనంగా చేపట్టబోయే సి సి రోడ్డు పనులు నడిగడ్డ తండా కాలనీ లో రోడ్డ్ నెంబర్ 3.లో 34. ముప్పై నాలుగు లక్షల రూపాయల అంచనా వ్యయంతో నూతనంగా చేపట్టబోయే సి సి రోడ్డు నిర్మాణం పనులకు. నడిగడ్డ తండా కాలనీ లో రోడ్డ్ నెంబర్ 10.లో 36. ముప్పై ఆరు లక్షల రూపాయల అంచనా వ్యయంతో నూతనంగా చేపట్టబోయే సి సి రోడ్డు నిర్మాణం పనులకు7). హైటెన్షన్ లైన్ రోడ్డు లో రూ. 199.00 ఒక కోటి తొంబై తొమ్మిది లక్షల రూపాయల అంచనా వ్యయంతో ఎస్ ఎం ఆర్ హైలాండ్ అపార్ట్మెంట్ నుండి నడిగడ్డ తాండ వరకు నూతనంగా చేపట్టబోయే (బాక్స్ డ్రైన్) వరద నీటి కాలువ నిర్మాణం పనులకు న్యూ కాలనీ నుండి రాజ్ దర్బార్ రెస్టారెంట్ వరకు రూ. 2 రెండు కోట్ల 50 యాభై లక్షల రూపాయల అంచనా వ్యయంతో నూతనంగా చేపట్టబోయే (బాక్స్ డ్రైన్) వరద నీటి కాలువ నిర్మాణం 9). శ్రీ లక్ష్మీ నగర్ కాలనీలో రూ. 39 ముప్పై తొమ్మిది రూపాయల అంచనా వ్యయంతో పాడైన సిసి రోడ్ల పునరుద్దరణ శ్రీల గార్డెన్ కాలనీలలో రూ 46 నలభై ఆరు లక్షల రూపాయల అంచనావ్యయంతో నూతనంగా చేపట్టబోయే సి,సి రోడ్ల నిర్మాణం మయూరి నగర్ కాలనీ లో రూ.32 ముప్పై రెండు లక్షల రూపాయల అంచనావ్యయంతో ఎస్బిఐ బ్యాంకు నుండి మందారం అపార్ట్మెంట్ వరకు నూతనంగా చేపట్టబోయే సి,సి రోడ్డు నిర్మాణం

హుస్నాబాద్ ప్రాంతాన్ని కరువు మండలంగా ప్రకటించాలి..!

అంబేద్కర్ చౌరస్తాలో బీఆర్ఎస్ ధర్నా..!!

ఆర్డీవో కార్యాలయంలో వినతిపత్రం అందించిన బిఆర్ఎస్ శ్రేణులు

హుస్నాబాద్, అక్టోబర్ 31 (తెలుగు కె 24 న్యూస్) హుస్నాబాద్ నియోజకవర్గాన్ని కరువు మండలంగా ప్రకటించాలని డిమాండ్ చేస్తూ శనివారం హుస్నాబాద్ అంబేద్కర్ చౌరస్తాలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అనంతరం ఆర్డీవో కార్యాలయంలో అధికారులకు వినతిపత్రం అందజేశారు. అనంతరం డిఆర్ఎఫ్ నాయకులు మాట్లాడుతూఈ ఏడాది రుతుపవనాలు మొదట్లో కురిసినా, చివరి దశలో పూర్తిగా చేతులెత్తేశాయని, హుస్నాబాద్ ప్రాంతంలో సగటు వర్షపాతం కంటే 40% తక్కువ వర్షపాతం నమోదైందని,దీంతో వరి, పత్తి, మొక్కజొన్న పంటలు ఎండిపోయి రైతులు తీవ్రంగా నష్టపోయారని భూగర్భ జలాలు అడుగంటి బోర్లు, బావులు ఎండిపోయాయని, చెరువులు, కుంటల్లో నీరు లేక పశువులకు తాగునీరు, దాణా కూడా కరువైందని,ఆవేదన వ్యక్తం చేశారు. కాబట్టి ప్రభుత్వం వెంటనే స్పందించి హుస్నాబాద్ మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలని బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు.రైతులను ఆదుకోకపోతే పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని ఈ సందర్భంగా హెచ్చరించారు.ఈ ధర్నాలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, రైతులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

మాదిగవాడలో పుట్టడమే శాపమా

టీచర్ దోపిడీకి ఐసిడిఎస్ అధికారులు కొమ్ము!

చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం యాదమరి మండలం అక్టోబర్ 31 తెలుగు కే న్యూస్ యాదమరి మండలంలో పనిచేయకుండానే ఆరు నెలల జీతం పొందుతున్న అంగన్వాడీ టీచర్ దళితులకు స్వాతంత్ర్యం వచ్చిందా లేదా అని పుల్లయ్యగారిపల్లి జనం ఆవేదన! మాదిగవాడలోని అంగన్‌వాడీ కేంద్రంలో దారుణమైన అన్యాయం జరుగుతోంది. గత ఆరు నెలలుగా టీచర్ అసలు కేంద్రానికే రాకుండా, ఇంట్లోనే కూర్చుని ప్రభుత్వం ఇచ్చే జీతాన్ని బరాబర్‌గా జేబులో వేసుకుంటోంది. వారానికి ఒక్కరోజు మాత్రమే వచ్చి వారం మొత్తానికి సరిపడా దొంగ సంతకాలు పెట్టి వెళ్ళిపోతోంది.ఉదయం నుంచి సాయంత్రం వరకు కేంద్రాన్ని ఆయా (సహాయకురాలు) ఒక్కతే నడుపుతోంది. అంగన్‌వాడీ కేంద్రం మాదిగవాడలో ఉండడం, పిల్లలు పేదవాళ్ళు కావడం, టీచర్ అగ్రకులానికి చెందినది కావడంతోనే ఈ నిర్లక్ష్యమా? మాదిగవాడలో పుట్టడం మేము చేసిన పాపమా లేక శాపమా? అని స్థానికులు గుండెలు మండిపోతున్నారు. ఈ దారుణం చూస్తుంటే అసలు దళితులకు స్వాతంత్ర్యం వచ్చిందా లేదా అనే ఆవేదన కలుగుతోందని ఊరి జనం ప్రశ్నిస్తున్నారు.ఇంత అక్రమం జరుగుతున్నా ఐసిడిఎస్ అధికారులు గానీ, సూపర్వైజర్లు గానీ పట్టించుకోకపోవడంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతోంది. తక్షణమే ఆ టీచర్‌పై కఠిన చర్యలు తీసుకోకపోతే పెద్ద ఎత్తున నిరసన తెలియజేస్తామని దళిత సంఘాలు, గ్రామస్థులు హెచ్చరిస్తున్నారు.

పట్టుబద్రులందరూ ఎమ్మెల్సీ ఓటరుగా నమోదు చేసుకోవాలి

తెలుగు కే న్యూస్ ప్రతినిధి రంగారెడ్డి జిల్లా ఎల్బీనగర్ బిఆర్ఎస్ సీనియర్ నాయకులు జక్కిడి రఘువీర్ రెడ్డి మహబూబ్నగర్ రంగారెడ్డి హైదరాబాదు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని అర్హులైన పట్టుభద్రులందరూ ఓటరుగా తమ పేరు నమోదు చేసుకోవాలని ఎల్బీనగర్ బిఆర్ఎస్ నాయకులు శ్రీ జక్కిడి రఘువీర్ రెడ్డి కోరారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2023 అక్టోబర్ 31 నాటికి లేదా అంతకుముందు డిగ్రీ లేదా తత్సమాన విద్యారత కలిగి ఉన్న ప్రతి ఒక్కరూ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటర్గా నమోదుకు అర్హులని తెలిపారు సంబంధిత విశ్వవిద్యాలయం లేదా విద్యాసంస్థ జారీ చేసిన డిగ్రీ మార్కుల మెమో లేదా ప్రొవిజినల్ సర్టిఫికెట్ కలిగి ఉండాలని పేర్కొన్నారు ఓటరుకు నమోదు కావల్సిన ఆధార్ కార్డు ఓటర్ గుర్తింపు కార్డు డిగ్రీ ప్రొవిజినల్ సర్టిఫికెట్ లేదా మార్కుల మెమో పాస్పోర్ట్ సైజ్ ఫోటో సెల్ నెంబర్ అవసరమని పేర్కొన్నారు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటర్ నమోదు గతంలో ఓటరుగా నమోదైన వారు సైతం తిరిగి కొత్తగా నమోదు చేసుకోవాలని స్పష్టం చేశారు నవంబర్ 6 20026 చివరి తేదీన పేర్కొన్నారు పట్టభద్రులైన ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని వినియోగించుకొని తమ ఓటు హక్కును నమోదు చేసుకోవాలని రఘువీర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు

చివరికి కత్తెర పురుగు తెగులు

కరీంనగర్ కే న్యూస్ అక్టోబర్ 23 వానాకాలంలో పంటలు సాగు చేసిన అన్నదాతలకు కాలం కలిసి రావడం లేదు. వర్షాలు కురవక అరకొరగా సాగు చేసిన పైర్లకు సాగు నీరందక ఎండిపోగా అన్నదాత ఆశలపై తెగుళ్లు దాడి చేస్తున్నాయి. ఫలితంగా పెట్టుబడుల భారం మోపెడవుతుండగా దిగుబడులపై తీవ్ర ప్రభావం చూపనుంది.మోగి పురుగు ఉధృతితో ఇప్పటికే నాలుగు సార్లు వరి పంటలో క్రిమిసంహారక మందు పిచికారీ చేశారు. పంట కోసే సమయంలో కత్తెర పురుగు సోకి వరి కంకులను కత్తిరిస్తుంది. దీంతో పంట దిగుబడి సగం వరకు తగ్గుతుందని రైతులు వాపోతున్నారు. ఎకరాకు 20 క్వింటాళ్ల దిగుబడి కూడా వచ్చే పరిస్థితి లేకుండా పోయింది.పెట్టుబడుల భారం నాలుగింతలు ఉమ్మడి జిల్లాలో 9.31 లక్షల ఎకరాల్లో వరి సాగు చేశారు. గత సీజన్తో పోల్చితే 5.45 శాతం మాత్రమే వరి సాగు విస్తీర్ణం తగ్గింది. అయితే వరి పొట్ట దశలో వర్షాలు కురవక సుమారు లక్ష ఎకరాల్లో పంట ఎండిపోయిందని అంచనా. ఎకరాకు రూ. 25 వేలు పెట్టుబడులు వెచ్చించారు. పంట సాగు మొదలుకుని మొగి పురుగు, ఆకుఎండు తెగుళ్లు, కంకి నల్లిపురుగు సోకి పంట ఎదుగుదల లేకుండా చేశాయి. సుడి దోమ ఇప్పటికే 20 శాతం పంటకు నష్టం చేశాయి. ఇది చాలదన్నట్టు పంట కోత సమయంలో రెండు రాత్రుల్లోనే కత్తెర పురుగు దాడి చేసి దిగుబడిని భూమి పాలు చేస్తున్నాయని రైతులు ఆందోళన చెందుతున్నారు.అయిదెకరాల్లో వరి పంట తెగుళ్ల నివారణకు అయిదుసార్లు క్రిమిసంహారక మందులకు రూ.3500, పిచికారీ చేయడానికి రూ.1750 ఖర్చు చేసినట్లు లక్ష్మీదేవిపల్లికి చెందిన మహేష్ అనే రైతు వాపోయారు.మొదళ్లలో చల్లాలి కత్తెర పురుగు నివారణకు వరి మొదళ్లలో అర లీటర్ క్లోరోపైరిఫాస్ 2 కిలోల బెల్లం, 10 కిలోల తవుడులో కలిపి చిన్న ముద్దల్లా చేసి వేయాలి. బివేరియా బాసియానా పౌడర్ 5 గ్రాములు లీటర్ నీటిలో కలిపి మధ్యాహ్నం 3 గంటల తర్వాత పిచికారీ చేయాలి. పొట్ట దశలోనైతే నిండా నీరు పెట్టాలి. దుబ్బులో ఉన్న పురుగులు చనిపోతాయి ప్రియదర్శిని ఏడీఏ

రెడ్డి సంఘం నూతన

కార్యవర్గం ఎన్నిక

కరీంనగర్ కే తెలుగు న్యూస్ అక్టోబర్ 31 సప్తగిరి కాలనీ రెడ్డి సంఘం నూతనంగా కార్యవర్గం ఎన్నికైన సందర్భంగా నూతన కార్యవర్గాన్ని ఘనంగా సన్మానించడం జరిగింది, ఈ సందర్భంగా ఆర్బివిఆర్ఆర్ విజ్ఞాన పరిషత్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా రెడ్డి సంక్షేమ సంఘం కు జరగబోయే ఎన్నికల్లో కార్యదర్శిగా పోటీ చేస్తున్న నరహరి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ కరీంనగర్ నడిబొడ్డులో సప్తగిరి కాలనీరెడ్డికుల బాంధవులు కలిసి సంఘ భవనాన్ని సమకూర్చుకోవడం చాలా సంతోషదాయకమని, ఇంకా ఈ భవనంలో అనేక సదుపాయాలు సమకూర్చుకోవడానికి కార్యవర్గం కృషి చేయాలని నూతన కార్యవర్గాన్ని అభినందించి శుభాకాంక్షలు తెలిపారు, ఆర్ బి వి ఆర్ ఆర్ విజ్ఞాన పరిషత్ కు జరగేఎన్నికల్లో అధ్యక్షులువంచ సుదర్శన్ రెడ్డి, కార్యదర్శిగా నరహరి లక్ష్మారెడ్డి, కోశాధికారిగా ఎడమ జగన్మోహన్ రెడ్డి, ప్యానల్ అభ్యర్థులకు ఓటు వేసి గెలిపించాలని కోరారు, సన్మాన కార్యక్రమంలో కూర మహిపాల్ రెడ్డి ఉపాధ్యక్షులు, గుడిపాటిరమణారెడ్డి సహ కార్యదర్శి, జగన్ రెడ్డి, గంటల నరసింహారెడ్డి, కొండం వెంకటరెడ్డి, తదితరులు పాల్గొన్నారు

దేశ ఆర్థిక ప్రగతికి పారిశ్రామికాభివృద్ధి, నైపుణ్య మానవ వనరులే కీలకం

2047 నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడమే లక్ష్యం

పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా యువతకు నైపుణ్య శిక్షణ..

ఉపాధి కల్పనే లక్ష్యం

డాక్టర్ మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థ జాతీయ సదస్సులో మంత్రి వివేక్ వెంకటస్వామి

మంచిర్యాల జిల్లా హైదరాబాద్, అక్టోబర్ 31: తెలుగు కే న్యూస్ ప్రతినిధి గంగాధరి రాజయ్య.2047 నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దాలన్న లక్ష్య సాధనకు నైపుణ్యాభివృద్ధి, పారిశ్రామిక ప్రగతి, సాంకేతిక పరిజ్ఞానం కీలకమని శక్తి, గనుల శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి అన్నారు. పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా యువతకు నైపుణ్య శిక్షణ అందించి, వారికి మెరుగైన ఉపాధి అవకాశాలు కల్పించడంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని తెలిపారు.డాక్టర్ మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థ స్వర్ణోత్సవాల సందర్భంగా హైదరాబాద్‌లో నిర్వహించిన రెండు రోజుల జాతీయ సదస్సులో మంత్రి పాల్గొని ప్రసంగించారు. 'ఆర్థిక వృద్ధి, సుస్థిర అభివృద్ధి, ప్రజా విధానాలు' అనే అంశంపై జరిగిన చర్చల్లో భాగంగా దేశ, రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి అవసరమైన అంశాలను వివరించారు.దేశం స్థిరమైన ఆర్థిక వృద్ధిని సాధించాలంటే అభివృద్ధి అన్ని ప్రాంతాలకు, అన్ని వర్గాలకు చేరాలని మంత్రి అన్నారు. ఆర్థిక వృద్ధి అంటే కేవలం స్థూల దేశీయోత్పత్తి పెరగడం మాత్రమే కాదని, ప్రజలకు మెరుగైన ఆదాయం, యువతకు ఉపాధి, ప్రభుత్వానికి అధిక ఆదాయం సమకూరడంతోపాటు సంక్షేమ కార్యక్రమాలకు మరిన్ని నిధులు అందుబాటులోకి రావడమని వివరించారు. దేశ ఆర్థికాభివృద్ధిలో పారిశ్రామిక రంగం కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. భారత్ అభివృద్ధి చెందిన దేశంగా ఎదగాలంటే ఏటా 8 శాతం స్థిరమైన ఆర్థిక వృద్ధి సాధించాల్సిన అవసరం ఉందని అన్నారు. ఇందుకు పరిశోధన, నూతన ఆవిష్కరణలు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం అందిపుచ్చుకోవాలని సూచించారు. ముఖ్యంగా కృత్రిమ మేధ (ఏఐ) విస్తరణతో ప్రపంచవ్యాప్తంగా ఉద్యోగ రంగంలో మార్పులు వస్తున్నాయని, ఈ పరిణామాలకు అనుగుణంగా యువత తమ నైపుణ్యాలను ఎప్పటికప్పుడు మెరుగుపరుచుకోవాలని పిలుపునిచ్చారు.

ఒకే దేశం-ఒకే ఎన్నిక అంశంపై

వికసిత్ భారత్ యూత్ పార్లమెంట్,

మంచిర్యాల జిల్లా ప్రతినిధి అక్టోబర్ 31,2026: తెలుగు కే న్యూస్ ప్రతినిధి గంగాధరి రాజయ్య.ప్రభుత్వ డిగ్రీ కళాశాల మంచిర్యాలలో ఒకే దేశం-ఒకే ఎన్నిక , అనే అంశంపై శనివారం రోజున వికసిత్ భారత్ యూత్ పార్లమెంట్ మంచిర్యాల జిల్లా స్థాయి ఎంపిక పోటీలు నిర్వహించారు, ఈ కార్యక్రమానికి ప్రభుత్వ డిగ్రీ కళాశాల మంచిర్యాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ జై కిషన్ ఓజా, అధ్యక్షత వహించారు, ఒకే దేశం-ఒకే ఎన్నిక, అనే అంశంపై డిగ్రీ కళాశాలల విద్యార్థిని విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు, ఒకే దేశం-ఒకే ఎన్నిక, అంశంపై ప్రసంగించడానికి ప్రతి విద్యార్థిని, విద్యార్థులకు, మూడు నిమిషాల చొప్పున కాలవ్యవధిని న్యాయ నిర్ణేతలు నిర్ణయించారు, డిగ్రీ విద్యార్థులు ఎంతో ఆసక్తితో స్వేచ్ఛాయుతమైన వాతావరణంలో వారి యొక్క ప్రసంగాల్ని చాలా ఉత్సాహంగా వ్యక్తిపరిచారు, ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ప్రభుత్వ డిగ్రీ కళాశాల మంచిర్యాల ప్రిన్సిపాల్, ప్రొఫెసర్ జై కిషన్ ఓజా, మాట్లాడుతూ ఒకే దేశం-ఒకే ఎన్నికపై, అంశం పై నిర్వహించిన సెమినార్ లో (1)ఏ. కార్తీక్, (ప్రభుత్వ డిగ్రీ కళాశాల మంచిర్యాల) 2, శివ నందిని (వాగ్దేవి డిగ్రీ కళాశాల),3 సాయి విగ్నేష్, (మి మ్స్, డిగ్రీ కళాశాల విద్యార్థులు మొదటి మూడు స్థానాలు సాధించినట్లు, విద్యార్థిని, విద్యార్థులు, చక్కగా పలు అంశాలను వివరించారని, విద్యార్థులను అభినందిస్తున్నట్టు యువత ఎన్నికల్లో పాల్గొంటూ ఎన్నికలపై అవగాహన లేని వారికి చైతన్యం కలిగించాలని, నాయకుల్ని ఎన్నుకునే విధానంలో ఓటర్ ప్రాధాన్యతే ఎక్కువగా ఉంటుందని, దేశ అభివృద్ధికి ఎన్నికలు ఎంతో కీలకమని, ఓటు వేసే సమయంలో ఇలాంటి ప్రలోభాలకు లొంగకుండా, దేశ భవిష్యత్తు అంతా నేటి యువత చేతుల్లో ఉందని, విద్యార్థిని విద్యార్థులకు హితవు పలికారు, ఈ కార్యక్రమంలో నోడల్ ఆఫీసర్ డాక్టర్ ఎం. కుమారస్వామి, అధ్యాపకులు, పాల్గొన్నారు

రైతుల కరెంట్ సమస్యలను

ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలి: ఈరవత్రి రాజశేఖర్

నిజామాబాద్ జిల్లా, ఆర్మూర్ మండలం, అక్టోబర్ 31, తెలుగు కే న్యూస్ ప్రతినిధి, రైతులకు నిరంతర విద్యుత్ సరఫరా అందించడంతో పాటు లో వోల్టేజ్ సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఈ.ఆర్. ఫౌండేషన్ చైర్మన్ ఈరవత్రి రాజశేఖర్ డిమాండ్ చేశారు.ఆర్మూర్ మండలంలోని అందాపూర్ గ్రామాన్ని సందర్శించిన ఆయన రైతులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. లో వోల్టేజ్ కారణంగా మోటార్లు సరిగా పనిచేయడం లేదని, ట్రాన్స్‌ఫార్మర్లు లోడ్‌ను తట్టుకోలేకపోతున్నాయని, దీంతో పంటలకు నీరందక దిగుబడులు తగ్గుతున్నాయని రైతులు ఆయన దృష్టికి తీసుకువచ్చారు. మరోవైపు పంటలకు గిట్టుబాటు ధర లభించక కొనుగోలుదారుల సిండికేట్‌తో రైతులు నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.కరెంట్ సమస్యలతో పాటు దళారుల దోపిడీ నుంచి రైతులను ప్రభుత్వం కాపాడాలని రాజశేఖర్ కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం గతంలో ఉన్న కరెంట్ కోతలు, ఎరువుల కొరత సమస్యలను మళ్లీ రైతులకు గుర్తు చేస్తోందని విమర్శించారు.అనంతరం ఇటీవల చిన్నపాటి శస్త్రచికిత్స చేయించుకున్న అందాపూర్ సర్పంచ్ లింబాద్రిని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ఆర్గుల్ సురేష్, నూకల శేఖర్, శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.

ఏడెకరాల్లో 90 క్వింటాళ్ల దిగుబడి

ఏడెకరాల్లో సన్నరకం వరి సాగు చేస్తే కత్తెర పురుగు సోకి 90 క్వింటాళ్ల దిగుబడే వచ్చింది. 210 క్వింటాళ్ల దిగుబడి రావాల్సి ఉండగా రెండు రోజుల్లోనే పంటంతా నష్టపోయాను. రూ.3 లక్షలకు పైగా నష్టం జరిగింది. 15 రోజుల ముందే తెగుళ్ల నివారణకు మందు పిచికారీ చేసినా కత్తెర పురుగు పంటను కత్తిరించింది రైతు : బైరిశెట్టి శ్రీనివాస్, బొమ్మకంటిపల్లి

చేర్యాల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో...

ఇందిరాగాంధీ వర్ధంతి

జనగామ నియోజకవర్గం, తెలుగు.కే.న్యూస్, (31అక్టోబర్) చేర్యాల:- ""'ఇందిరా గాంధీ వర్ధంతి''"' సందర్భంగా చేర్యాలలో కె.పి.ఆర్. క్యాంప్ కార్యాలయంలో ఇందిరాగాంధీ వర్ధంతి సందర్భంగా , కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి, మాజీ ఎమ్మెల్యే , కొమ్మూరు ప్రతాపరెడ్డి ఆదేశానుసారం , దివంగత ""'మాజీ ప్రధానమంత్రి ఇందిరాగాంధీ''"' చిత్రపటానికి పూలమాలలు వేసి కాంగ్రెస్ నాయకులు నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో... మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మంజ మల్లేశం, పట్టణ అధ్యక్షులు దాసరి శ్రీకాంత్, జిల్లా ఉపాధ్యక్షులు పుర్మ ఆగంరెడ్డి, కొమురవెల్లి దేవస్థానం మాజీ చైర్మన్ ఆడెపు చంద్రయ్య, కౌన్సిలర్లు వెలుగుల దుర్గయ్య, పోతుగంటి ప్రసాద్ గౌడ్, మహమ్మద్ షరీఫా కాజా, యూత్ కాంగ్రెస్ నాయకుడు కాత శ్రీనివాస్, , మార్కెట్ డైరెక్టర్ పచ్చిమట్ల వెంకటయ్య గౌడ్, యూత్ కాంగ్రెస్ నాయకుడు అందే నాని, మాజీ మార్కెట్ డైరెక్టర్లు తడక లింగం గుప్తా, పాల లక్ష్మీనారాయణ, మైనార్టీ నాయకుడు మహమ్మద్ జహీరుద్దీన్, కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి మంచాల చిరంజీవిలు, అంబాల రాము, దినేష్ గౌడ్, వివిధ వార్డుల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు శని గారి, బిక్షపతి, గూడ

నాగశేఖర్, శ్రీరామ్ వెంకటేష్, బుడిగే వెంకటేష్, పట్టణ కమిటీ కార్యదర్శులు తుమ్మలపల్లి సంతోష్ , మల్లి గారి నర్సింలు, బుడిగే సతీష్ ,పరంకుశం వెంకటేష్, ఎర్ర మైసగళ్ళ గణేష్ , బోదాసు బాబు తదితరులు పాల్గొన్నారు.

నా మిత్రుడు శ్రీ అవ్వారు రవిశంకర్

మాధవరం--1 ఎన్నికైన సందర్భంగా

మర్యాదపూర్వకంగా కలిసి హృదయపూర్వక

సిద్ధవటం తెలుగు కె న్యూస్ అక్టోబర్ 31 సిద్ధవట మండలం మహబూబ్నగర్ గ్రామ నివాసి లాయర్ షేక్ నాయబ్ రసూల్ అడ్వకేట్ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.ప్రజాసేవలో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, ప్రజల ఆదరాభిమానాలతో మంచి పేరు సంపాదించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను.

ఇట్లు,
అడ్వకేట్ షేక్ నాయబ్ రసూల్
అధ్యక్షులు, అన్నమయ్య జిల్లా
ఇంటెలెక్చువల్ ఫోరమ్.

పదవీ విరమణ పొందుతున్న

అధికారికి సన్మానం

జైపూర్ అక్టోబర్ తేది:31.10.2026 తెలుగు కె న్యూస్ ప్రతినిధి గంగ దారి రాజయ్య.సింగరేణిలో దాదాపు 37 సంవత్సరాలు వివిధ ఏరియాలలో, వివిధ హోదాలలో విధులు నిర్వర్తించి, ఎస్టిపిపి ఎజిఎం(ఈడఎం) గా అంకిత భావంతో పదవీ బాధ్యతలు నిర్వహించిన పి. మహేందర్ గారిని ఎస్టిపిపి అధికారులు మరియు ఉద్యోగులు ఎస్టిపిపి లోని పరిపాలనా భవనంలోని కాన్ఫరెన్స్ హాల్ లో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎస్టిపిపి జిఎం (పిసిఎస్) శ్రీ వి.వి. సుధాకర్ రెడ్డి గారు హాజరయ్యి, మాట్లాడుతూ సింగరేణి లో సుదీర్ఘ కాలం పాటు సేవలు అందించి, పదవి విరమణ పొందుతున్న ఎజిఎం(ఈడఎం) పి. మహేందర్ గారికి శుభాకాంక్షలు తెలుపుతూ, వారి శేష జీవితం సుఖ, సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరారు.అనంతరం అధికారులు పి. మహేందర్ గారి గురించి మాట్లాడుతూ వారితో పనిచేసిన అనుభవాలను పంచుకున్నారు. మహేందర్ సింగరేణిలో అసిస్టెంట్ ఫోర్మెన్ ట్రైని గా ఉద్యోగం పొంది అంకిత భావంతో, కృషి, పట్టుదలతో అంచలంచలుగా ఎదుగుతూ అడిషనల్ జనరల్ మేనేజర్ గా ఉన్నత స్థాయికి చేరారని అన్నారు. వారు కంపెనీకి ఎన్నో రకాలుగా సేవలందించడం జరిగింది. విరు ఓపెన్ కాస్ట్ ప్రాజెక్టు-3 లో పనిచేసిన కాలంలో 16 ఓబీ రిమూవల్ డోజర్ లను నిరంతరం అందుబాటులో ఉండేలా చూసి మైన్ టార్గెట్ ను సాధించడంలో చేసిన కృషి అభినందనీయం అన్నారు. ఆర్కే- ఓపెన్ కాస్ట్ ప్రాజెక్టు లో ప్రాజెక్ట్ ఇంజనీర్ గా విధులు నిర్వహిస్తూ, 6 సంవత్సరాలు బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను చేరుకునేలా సేవలు అందిచారన్నారు. అలాగే వారు ఎస్టిపిపి లో ఎఫ్జిడి(ఫ్లూ గ్యాస్ డి-సల్ఫరైజేషన్) నిర్మాణ పనులను వేగవంతం చేయడం ద్వారా పురోగతికి తిసుకోచ్చారన్నారు. అనంతరం అధికారులు మరియు ఉద్యోగులు ఎజిఎం(ఈడఎం) పి. మహేందర్ గారిని శాలువాలతో సన్మానించి, పూలమొక్క మరియు మేమెంటోల ను అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో, జిఎం (పిసిఎస్) వి.వి. సుధాకర్ రెడ్డి ఏఐటియుసి పిట్ సెక్రెటరీ సత్యనారాయణ , సిఎంఓఎఐ బ్రాంచ్ ప్రెసిడెంట్ డి. పంతులా , చీఫ్(ఓఎం) కే. శివప్రసాద్ , డిజీఎం (సివిల్) రాము , ఎస్వో టు ఈడి వెంకటయ్య , ఎస్వో టు జీఎం శంకర్ , సీనియర్ పర్సనల్ ఆఫీసర్ ఠాకూర్ మోహన్ సింగ్ ఇతర అధికారులు మరియు ఉద్యోగులు పాల్గొన్నారు. అధికార ప్రతినిధి జైపూర్ విలేకరి గంగాధర్ రాజయ్య

కేటీఆర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన బీఆర్ఎస్ నాయకులు

హైదరాబాద్‌లోని నివాసంలో భేటీ.. పలు అంశాలపై నాయకుల మర్యాదపూర్వక సమావేశం

హైదరాబాద్: తెలుగు కే న్యూస్ బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను శనివారం హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు రేణికుంట్ల ప్రవీణ్, బెల్లంపల్లి మున్సిపల్ కౌన్సిలర్ కంపల్లి రాజం, దొంగల రాజ్ కుమార్ (చింటూ), పెద్దనపల్లి సర్పంచ్ కాల్వల శరత్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కేటీఆర్‌ను కలిసి పుష్పగుచ్ఛంతో అభివాదం చేశారు. ఈ భేటీలో నాయకులు పరస్పరం ఆత్మీయంగా మాట్లాడుకున్నారు.

మాజీ మంత్రివర్యులు సత్యవతి రాథోడ్ కు

జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కోనేటి నరసింహ

తెలుగు కే న్యూస్ తెలంగాణ మాజీ మంత్రివర్యులు సత్యవతి రాథోడ్ గారిని వారి కార్యాలయంలో కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ గిరిజనుల సంక్షేమం కోసం గిరిజనుల అభివృద్ధి ధ్యేయంగా కృషి చేయాలని కోరుతు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు

పారిశుద్ధం నిల్వతో

ఇక్కట్లు పట్టించుకోని అధికారులు

సిద్ధవటం తెలుగు కే న్యూస్ , అక్టోబర్ 31 పారిశుద్ధ్యం పేరుకుపోయి దుర్వాసన వెదజల్లుతున్న తొలగింపు చర్యలు చేపట్టలేదని సంటి గారి పల్లె ఎస్సీ కాలనీవాసులు తెలిపారు మండలంలోని, సంటి గారి పల్లి ఎస్సీ కాలనీ సమీపాన పారిశుధ్యం పేరుకు పోయి దుర్వాసన, మొదలై, కంపు కొడుతుందని ఎస్సీ కాలనీ నివాస ప్రజలు తెలిపారు ఈ సందర్భంగా వారు శనివారం మాట్లాడుతూ కాలనీ సమీప ప్రాంతంలో రహదారి ఇరువైపులా పారిశుద్ధ్యం తొలగింపు చేపట్టగా దోమలు విపరీతంగా ఉన్నాయని తొలగింపు చర్యలు చేపట్టి అంటు వ్యాధులు సోకకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు ఈ విషయమై మండల డిప్యూటీ ఎంపీడీవో మెహతాబ్ యాస్మిన్ వివరణ కోరగా సంటి గారి పల్లి ఎస్సీ కాలనీ సమీపాన ఉన్న పారిశుద్ధాన్ని తొలగింపు చర్యలు చేపట్టేందుకు పంచాయతీ కార్యదర్శి రజియా దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం చేస్తామన్నారు

'రన్ ఫర్ యూనిటీ'లో

పోలీసు బెటాలియన్ సిబ్బంది

సిద్దవటం, తెలుగు కే న్యూస్ అక్టోబర్ 31రాష్ట్రీయ ఏక్తా దివస్ -- 2026 సందర్భంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకుని భాకరాపేట 11వ పోలీసు బెటాలియన్‌లో శనివారం 'రన్ ఫర్ యూనిటీ' కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కమాండెంట్ కె. ఆనందరెడ్డి ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో బెటాలియన్ అధికారులు, సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు. అనంతరం సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. జాతీయ ఐక్యతా ప్రతిజ్ఞ చేసి, దేశ సమైక్యత, సమగ్రత, సోదరభావాన్ని కాపాడేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ప్రతినబూనారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమాండెంట్ పి. రాజశేఖర్, ఆర్ఐలు, ఆర్ఎస్ఐలు, ఏఆర్ఎస్ఐలు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

పరామర్శ

పెద్దపల్లి జిల్లా అక్టోబర్ 31 తెలుగు కే న్యూస్ ప్రతినిధి గంగాధరి రాజయ్య. కమాన్‌పూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ (ఫూవీజ) చైర్మన్ వైనాల రాజు గారి తండ్రి, స్వర్గీయ వైనాల సాంబయ్య (80)గారి దశదిన కర్మ కార్యక్రమానికి ఈరోజు టిపిసిసి నాయకులు, జననేత పెర్క శ్యామ్ , మాజీగ్రుజ చొప్పరి సదానందం ,ఐజజ కార్యదర్శి గాండ్ల మోహన్,బీజేపీ నాయకులు మొలుమూరి శ్రీనివాస్,కాంగ్రెస్ పార్టీ కమాన్ పూర్ మండల ప్రధాన కార్యదర్శి మల్యాల తిరుపతి,మాజీ మండల అధ్యక్షులు భూపెల్లి రాజయ్య, మాజీ ఎజ్ౕషె ముత్యాల శ్రీనివాస్ ,అధివరహ స్వామి డైరెక్టర్లు చాట్ల రాజమల్లు,భూసా శ్రీనివాస్ గౌడ్ గార్లు హాజరై, వారి చిత్రపటానికి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ సందర్భంగా వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

చర్మ రోగాలతో విద్యార్థులకు ఇక్కట్లు

సిద్ధవటం తెలుగు కే న్యూస్ , అక్టోబర్ 31జిల్లా పరిషత్ హై స్కూల్ఉన్నత పాఠశాలలో చదువుతున్నవిద్యార్థిని, విద్యార్థులకు చర్మ రోగాలతో ఇక్కట్లు పడ్డారు మండలంలోని,టక్కోలి గ్రామం జిల్లా పరిషత్ హై స్కూల్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులకు శనివారం ఒక్కసారిగా 15 మంది విద్యార్థిని, విద్యార్థులవంటిపై దురదలు, పుట్టడంతో విద్యార్థినీ విద్యార్థులు భయాందోళనకు గురయ్యారు ఈ సందర్భంగా స్కూల్ హెడ్మాస్టర్ ఉమామహేశ్వరుడుమాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థుల ఒంటిపై దురదలు రావడంతో పి కొత్తపల్లి వైద్య సిబ్బందికి తెలిపామని విద్యార్థినీ విద్యార్థుల కు మందు బిల్లలు పంపిణీ చేపట్టి పాఠశాల గదులలో స్ప్రేయింగ్ చేయించమన్నారు వైద్యాధికారి డాక్టర్ మురళీ మోహన్ మాట్లాడుతూ పాఠశాల ఆవరణంలో ఉన్న కానుగ చెట్లపైనుండి పొడి రాలడంతో విద్యార్థినీ విద్యార్థులకు దురద వచ్చిందని వైద్య సిబ్బంది వెళ్లి పరీక్షలు చేసి మందు బిల్లలు పంపిణీ చేశారని పాఠశాల ఆవరణంలో ఉన్న చెట్లను తొలగించమని స్కూల్ సిబ్బందికి తెలిపామన్నాను ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉమామహేశ్వరుడు, వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు

డిల్లీ లోనీ రాంలీలా మైదానంలో

ఆదివారం.నిరసన సభ

జైపూర్ అక్టోబర్ 31 తెలుగు కే న్యూస్ ప్రతినిధి గంగాధరి రాజయ్య. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించే నిరసన సభకు తరలివెళ్లిన జైపూర్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు. ఓటు చోరీ పై కాంగ్రెస్ పార్టీ గత మూడు నెలలుగా నిరసన కార్యక్రమాలు చేపడుతున్న విషయం తెలిసిందే, అందులో భాగంగా ఓటు బచావో, దేశ్ బచావో అంటూ ఈ భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నారు. సభకు నాయకులు కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి గోనె నర్సయ్య, మండల ప్రధాన కార్యదర్శులు మాజీ ఎంపీటీసీ మంతెన లక్ష్మణ్, వేముల రవీందర్ గౌడ్, వైస్ ప్రెసిడెంట్ ఉస్కమల్ల రవి, సర్పంచ్ తాళ్ళపెలి అంజన్ గౌడ్, సీనియర్ నాయకులు మున్నా భాయి, లక్కెపురం భూమేష్ డిల్లీకి తరలివెళ్లారు.

రైతులకు ఆరుతడి పంటల సాగుపై అవగాహన సదస్సు నిర్వహించిన

వ్యవసాయ శాఖ

నిజామాబాద్ జిల్లా, జక్రాన్ పల్లి మండలం, అక్టోబర్ 31 తెలుగు కే న్యూస్ ప్రతినిధి, జక్రాన్ పల్లి మండలం పరిధిలోని బాలనగర్ గ్రామం లో రైతులకు ఆరుతడి పంటల సాగుపై అవగాహన కల్పించేందుకు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా వ్యవసాయ అధికారిని స్వాతిలత మాట్లాడుతూ, ప్రస్తుత వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా రైతులు ఆరుతడి పంటల సాగుపై దృష్టి సారించాలని సూచించారు. తక్కువ నీటి లభ్యత ఉన్న ప్రాంతాల్లో నీటిని పొదుపుగా వినియోగించుకుంటూ ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయాలని తెలిపారు. పంటల ఎంపిక, విత్తనాల ఎంపిక, సాగు పద్ధతులు, ఎరువుల వినియోగం, చీడపీడల నివారణ వంటి అంశాలపై రైతులకు అవగాహన కల్పించారు.ఆరుతడి పంటల సాగు ద్వారా నీటి వినియోగాన్ని తగ్గించడంతో పాటు పెట్టుబడి ఖర్చులను నియంత్రించుకుని మెరుగైన దిగుబడులు సాధించవచ్చని వివరించారు. వ్యవసాయ శాఖ అందిస్తున్న సలహాలు, సూచనలను పాటిస్తూ లాభదాయకమైన పంటల సాగుకు రైతులు ముందుకు రావాలని అధికారులు కోరారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారిని స్వాతి లత , గ్రామ సర్పంచ్ కొమిరె రాజు, గ్రామ కార్యదర్శి పుప్పాల హారిక, గ్రామ సభ్యులు, గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

మియాపూర్ భూములతో ప్రభుత్వం వ్యాపారం చేయొద్దు ..

550 ఎకరాలు పేద ప్రజల కోసం ఉపయోగించాలి..

భవిష్యత్తు తరాల కోసం ప్రభుత్వ భూమి రక్షించాలి

ప్రస్తుతం నివాసం ఉంటున్న కాలనీవాసులకు వెంటనే ఇంటి పట్టాలు ఇవ్వాలి..

శేరిలింగంపల్లి తెలుగు కె న్యూస్.. మియాపూర్ ప్రభుత్వ భూములతో వ్యాపారం చేయవద్దు అని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ అన్నారు. సుప్రీంకోర్టు మియాపూర్ భూములను ప్రభుత్వ భూములుగా తేలుస్తూ ఇచ్చిన తీర్పును స్వాగతిస్తూ శనివారం మియాపూర్ భూ ముల్లో సిపిఎం బృందం పర్యటించింది. అనంతరం జాన్ వెస్లీ మాట్లాడుతూ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును పూర్తిగా తమ పార్టీ స్వాగతిస్తుందని ఆయన తెలిపారు. సుప్రీంకోర్టు తీర్పు వచ్చిన వెంటనే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వ భూములను వేలం వేస్తామని మాట్లాడడం ఏమాత్రం మంచిది కాదు అని అన్నారు. ప్రభుత్వ భూమి అంటే కేవలం ప్రభుత్వాలు అమ్ముకునే వ్యాపార వస్తువుగా భూమిని చూడవద్దు అని ఆయన అన్నారు. సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుకు అనుగుణంగా ఆ భూమిని పేదలకు ఉపయోగపడేందుకు ప్రభుత్వం ఇచ్చిన హామీలో భాగంగా హైదరాబాద్ మహానగరంలో ఎప్పటికీ లక్షలాదిమంది ఇల్లు లేని నిరుపేదలు దరఖాస్తులు చేసుకున్నారని ఈ భూమిని ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి కేటాయించాలని వారు డిమాండ్ చేశారు. పేదలకు భూములు కేటాయించకుండా బడా బాబులకు కట్టపెట్టే ప్రయత్నం చేస్తే సిపిఎం పార్టీ తరపున ఆందోళన కార్యక్రమాలు చేస్తామని ఆయన ప్రభుత్వానికి తెలిపారు. ఈ ప్రాంతంలో పదిహేను వేల కుటుంబాలు ఈ భూమిలో స్థిర నివాసం ఏర్పాటు చేసుకుని సంవత్సరాలుగా జీవిస్తున్నారని వారిని ఎట్టి పరిస్థితుల్లో అక్కడి నుండి తొలగించే ప్రయత్నం చేయవద్దని ఆయన ప్రభుత్వానికి సూచించారు. ప్రభుత్వం ఈ భూమి రాష్ట్ర సంక్షేమానికి ఉపయోగపడే విధంగా తీసుకునే ప్రతి చర్యకు తమ పార్టీ మద్దతు ఉంటుందని తెలిపారు. ఈకార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ తో పాటు సీపీఎం రంగారెడ్డి జిల్లా కార్యదర్శి సామ్యూల్ , రంగారెడ్డి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు, శేరిలింగంపల్లి జోన్ కార్యదర్శి శోభన్ , జగన్, మాణిక్యం, కృష్ణ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

చేర్యాల ఐదవ వార్డ్, ఆరో వార్డు,'

కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుల ఎన్నిక ఏకగ్రీవం.

జనగామ నియోజకవర్గం, తెలుగు.కె.న్యూస్, (31అక్టోబర్) చేర్యాల:- నియోజకవర్గ ఇన్చార్జ్ మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి పిలుపు మేరకు ఈరోజు చేర్యాల పట్టణంలో ఐదవ ,ఆరవ వార్డు కాంగ్రెస్ పార్టీ కమిటీలను పట్టణాధ్యక్షుడు, దాసరి శ్రీకాంత్ ఆధ్వర్యంలో... ఎన్నుకోవడం జరిగింది. ఐదవ వార్డ్ అధ్యక్షునిగా బస్వరాజు యాదగిరి, ఆరవ వార్డు అధ్యక్షునిగా బుట్టి బిక్షపతి ను ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు పుర్మ ఆగంరెడ్డి, కొమురవెల్లి దేవస్థానం మాజీ ఛైర్మెన్ ఆడెపు చెంద్రయ్య, చేర్యాల మండల అధ్యక్షులు మంజె మల్లేశం, కౌన్సిలర్లు పోతుగంటి ప్రసాద్ వెలుగల దుర్గయ్య , మండల పరిషత్ మాజీ కో-ఆప్షన్ సభ్యులు ఎండీ ఖాజా, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పచ్చిమడ్ల వెంకటయ్య, మాజీ కౌన్సిల్లరు చెవిటి లింగం ఆడెవు నరేందర్, ముస్త్యాల యాదగిరి, పచ్చిమడ్ల సతీష్, నాయకులు అంబాల నాగేశ్వర్ గౌడ్ ,చింతల మల్లేశం, కాటం శ్రీనివాస్, అంబాల రాము, బుట్టి యాదగిరి, పచ్చిమడ్ల సత్యనారాయణ,గూడ నాగశేఖర్ , శ్రీరామ్ వెంకటేష్ ,బుడిగె సతీష్, తుమ్మలపల్లి సంతోష్, మల్లిగారి నర్సింలు ఎర్రమైసగళ్ళ గణేష్ బోదాసు బాబు ఎండీ జహీరోద్దీన్ నర్ర మహేష్ పరాంకుశం, వెంకటేష్ ,వెలుగల సంతోష్ బరిగెల ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.